ఆన్‌లైన్‌లో 10న యోగాసనాల పోటీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న ఆన్‌లైన్‌లో యోగాసనాల పోటీలను నిర్వహించనున్నట్లు ఆయుష్ కమిషనర్ కల్నల్ వి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న విజయవాడలో 8వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబరు 9441014521ను సంప్రదించాలని, ఆసనాల స్థితిలో ఉన్న చిత్రాలను ఫొటోలను advyoga2022@gmail.comఅనే ఇ-మెయిల్‌కు పంపాలని కోరారు.

డిజిపి అపాయింట్‌మెంట్ కోరిన పవన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ అపాయింట్ కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు మోపడం, వేధింపులు తదితర అంశాలపై మాట్లాడేందుకు తనతో పాటు వచ్చే ప్రతినిధి బృందానికి సమయం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ డిజిపికి లేఖ రాశారు.

టిడిపిలోనే దివ్యవాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధికార ప్రతినిధి దివ్యవాణి ఆ పార్టీని వీడుతున్నట్లు ట్విటర్‌లో ప్రకటించారు. మూడేళ్ల పాటు టిడిపి కోసం కష్టపడితే 'మహానాడు'లో కనీస గుర్తింపు కూడా లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టిడిపి క్రమ శిక్షణా సంఘం అధ్యక్షులు ట్విట్టర్‌లోనే పోస్టు చేశారు.

అనంతరం ఆమెతో సంప్రదింపులు జరిపారు. అర్జునుడుతో మాట్లాడిన అనంతరం దివ్యవాణి తన రాజీనామాను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. రాజీనామా చేస్తున్నట్లు పెట్టిన పోస్టును కూడా ఆమె ట్విట్టర్ నుంచి తొలగించారు. దీంతో టిడిపి అధికార ప్రతినిధిగా ఆమె కొనసాగుతారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

గోదావరి డెల్టాలో 'ముందస్తు' ఖరీఫ్

నేడు కాల్వలకు సాగు నీటిని విడుదల చేయనున్న మంత్రి అంబటి

క్లోజర్ పనులు పూర్తి కాకపోవడంతో రైతుల అసంతృప్తి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'ముందస్తు వ్యవసాయ ప్రణాళికలో భాగంగా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి పాత ఉభయ గోదావరి జిల్లాల్లోని సాగు నీటి కాలువకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు బుధవారం నీటిని విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నవంబరులో భారీ వర్షాలు, వరదల నుంచి రైతులను రక్షించేందుకు ముందస్తు ఖరీఫ్‌ను చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ధవళ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి తూర్పు, మధ్య, డెల్టా పశ్చిమ కాల్వల ద్వారా ఉభయ గోదావరి జిల్లాలకు సాగు, తాగునీరు అందిస్తుంటారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 5.54 లక్షల ఎకరాలు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 4.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏటా ఏప్రిల్‌లో నెలాఖరుకు కాలువలకు నీటి సరఫరా నిలిపేసి జూన్ 15 నాటికి సాగు నీటిని విడుదల చేసేవారు. ఈ ఏడాది 15 రోజుల ముందుగానే నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మూడు టిఎంసిల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ నీరు నారుమళ్లు, తడుల వరకూ సరిపోతుందని చెప్తున్నారు. రైతులు సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

పూర్తి కాని క్లోజర్ పనులు

కాలువలకు బుధవారం నుంచి విడుదల కానున్నా క్లోజర్ పనులు నేటికీ పూర్తి కాలేదు.దీంతో, ఆయకట్టు శివారు భూములకు నీటి కొరతతో పాటు ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. క్లోజర్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ ఏడాది రూ.43 కోట్లతో 275 క్లోజర్ పనులకు ఆమోదం లభించింది. కోనసీమలో 212 పనులు, తూర్పుగోదావరిలో 22, కాకినాడలో 41 పనులు చేపట్టాల్సి ఉంది. స్లూయిజ్‌ల నిర్మాణాలు, మరమ్మతులు, కాలువల్లో పూడికతీతలు, గుర్రపు డెక్క తొలగింపు, రిటైనింగ్ వాల్స్, షట్టర్ల మరమ్మతులు వంటి పనులు వీటిలో ఉన్నాయి. ఈ పనులకు గానూ రెండు విడతల్లో టెండర్లు పిలిచారు. మరమ్మతులు, నిర్మాణ పనుల కోసం మే 16న, తూడు, గుర్రపు డెక్కను తొలగింపు పనులకు మే 23న టెండర్లకు గడువు తేదీ నిర్ణయించారు. గతేడాది రూ.21 కోట్లతో 178 పనులకు పరిపాలనా ఆమోదం లభించినప్పటికీ 30 రోజులు వ్యవధిలో పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదు. దీంతో, రబీలో శివారు భూములకు నీరందలేదు. మోటార్ల ద్వారా పంటలకు తడి పెట్టుకోవాల్సి వచ్చింది. స్లూయిజ్ గేట్ల లీకుల కారణంగా కోనసీమలో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత పనులకు సంబంధించి రూ.60 కోట్ల వరకూ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. దీంతో, ఈ ఏడాదికి సంబంధించి తాజాగా పిలిచిన టెండర్లకు కాంట్రాక్టర్లు పెద్దగా ఆసక్తి చూపనట్లు సమాచారం.

పనులకు ఇబ్బంది ఉండదు

తూర్పు డెల్టాలో 41 పనులకు ఆమోదం లభించింది. ఏడు పనులకు మంగళవారం టెండర్లు తెరిచారు. రెండింటికి రెస్పాన్స్ లేదు. మిగిలిన 34 పనులకు సంబంధించిన టెండర్లు బుధ, గురువారాల్లో తెరుస్తాము. కాలువలకు నీటిని విడుదల చేసినా పనులకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

- డివి.రామ్‌గోపాల్, ఇఇ, తూర్పు కెనాల్

అమెరికాలో బాపట్ల మహిళ మృతి

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

అమెరికాలోని ఫ్లారిడాలో ప్యారాచూట్ ప్రమాదానికి గురై బాపట్ల జిల్లాకు చెందిన ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు స్వల్ప గాయాలయ్యాయి. యద్దనపూడి మండలం, చింతపల్లిపాడుకు చెందిన అనపర్తి వాసుకి సుప్రజ(34)తో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వాసు 11 ఏళ్ల క్రితమే చికాగోలో కుటుంబంతో సహా స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు అక్షిత్‌చౌదరి, కుమార్తె అతిథ ఉన్నారు. పిల్లలకు సెలవులు కావడంతో ఈ కుటుంబంతో పాటు మరో నాలుగు కుటుంబాలు ఫ్లోరిడాకు 12 రోజుల విహారయాత్రకు వెళ్లాయి. ఐదో రోజైన మంగళవారం తెల్లవారుజామున సుప్రజ తన కుమారుడు అక్షిత్‌తో ప్యారాచూట్ ప్లేయింగ్ చేస్తున్నారు. పార్యాచూట్ విఫలమై కుప్పకూలి అందులో ఉన్న తల్లి కొడుకు కిందపడిపోయి సుప్రజకు తీవ్ర గాయాలు అక్షిత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఆమెను వెంటనే హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. అక్షిత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మరో రెండురోజులలో సుప్రజ మృతదేహం స్వగ్రామానికి చేరుకునే అవకాశం ఉందని ఆమె తండ్రి శ్రీనివాసరావు తెలిపారు.

ఒంటి గంట వరకే అంగన్వాడీ సెంటర్లు

- యూనియన్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నెలకొన్న ఎండల తీవ్రత దృష్ట్యా జూన్ నెల మొత్తం అంగన్వాడీ సెంటర్లను మధ్యాహ్నం ఒంటి గంటకు మూసేసి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎఆర్ అనూరాధను ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శి జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ మంగళవారం లేఖ రాశారు.

ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రీస్కూల్ విద్యార్థులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలు ఎండదెబ్బకు గురవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జూన్ నెల మొత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే అంగన్వాడీలు నడిపేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

కాకినాడ డిఆర్‌డిఎ పిడి కార్యాలయం వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సంఘం కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.బేబిరాణి

ఉద్యోగ భద్రత కల్పించండి

- వెలుగు విఒఎల ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వెలుగు విఒఎలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన డిఆర్‌డిఎ పిడి కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాలో డిఆర్‌డిఎ పిడి కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. వయోపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, మూడేళ్ల సర్వీసు పూర్తిచేసిన యనిమేటర్లు, పురుష విఒఎల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా గ్రూపుల విలీనాన్ని రద్దు చేయాలని కోరారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని నినదించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని డిఆర్‌డిఎ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో బొమ్మల సత్రం నుండి సిఎల్‌ఆర్‌సిపిడి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని డిఆర్‌డిఎ పిడి ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు.

AMBICA AGARBATHIES AROMA & INDUSTRIES LIMITED
Regd.Office: Sankar Towers, Power pet, Eluru, West Godavari Dist , Andhra Pradesh-534002. CIN:L24248AP1995PLC020077
31 మార్చి 2022తో ముగిసిన ఒకటవ త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల సంగ్రహణ (రూ.లక్షలలో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2022 ఆడిట్ చేసినవి	సంవత్సరం నుండి తేది 31-03-2022 ఆడిట్ చేసినవి	ముగిసిన త్రైమాసికం 31-03-2022 ఆడిట్ చేసినవి
1	కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	3858.28	11701.84	3981.09
2	కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను ముందు, అసాధారణమైన మరియు/లేదా అసాధారణ అంశాలు)	214.04	59.97	22.03
3	పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (అసాధారణమైన మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	214.04	59.97	22.03
4	పన్ను తరువాత కాలంలో నికర లాభం/(నష్టం) (అసాధారణమైన మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	151.51	240.10	355.28
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [(కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)]	151.51	240.10	355.28
6	సమాన వాటా మూలధనం	1,717.74	1,717.74	1,717.74
7	ఇతర ఈక్విటీ (గత సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపిన రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)		8345.80	
8	ఒక్కో షేరుకు ఆదాయాలు (అసాధారణ అంశాలకు ముందు) (ప్రతిది రూ.10/-)			
	(ఎ) బేసిక్:	0.88	1.40	2.07
	(ఎ) డైల్యూటెడ్:	0.88	1.40	2.07
9	ఒక్కో షేరుకు ఆదాయాలు (అసాధారణమైన వస్తువుల తర్వాత) (ఒక్కోక్కటి రూ.10/-)			
	(ఎ) బేసిక్:	0.88	1.40	2.07
	(ఎ) డైల్యూటెడ్:	0.88	1.40	2.07

గమనిక:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడ్డాయి మరియు సిఫార్సు చేయబడ్డాయి మరియు 30 మే 2022న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడింది.
2. సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యూలేషన్స్, 2015, యొక్క రెగ్యూలేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మట్ యొక్క సారం. స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ వద్ద www.bseindia.com అందుబాటులో ఉండును.

for AMBICA AGARBATHIES AROMA & INDUSTRIES LIMITED
Sd/-
Ambica Krishna
Chairman & Managing Director
Place : Eluru
Date : 30-05-2022

కోనసీమలో ఇంటర్నెట్ కష్టాలు

- నిలిచిన అంతర్జాల సేవలు
- మస్తర్ల కోసం 'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాలు
- జిల్లా సరిహద్దులకు తరలుతున్న ఐటి ఉద్యోగులు

ప్రజాశక్తి- అమలాపురం

అమలాపురం విధ్వంసం ఘటనతో కోనసీమ జిల్లాలో ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపేశారు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్క్ ఎట్ హోమ్‌లో పనిచేసే సాఫ్ట్ వేర్ ఉద్యోగి నుంచి క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధి హామీ సిబ్బంది వరకూ వారం రోజులుగా ఇంటర్నెట్ సేవల కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఇంటర్నెట్ కోసం జిల్లా సరిహద్దు ప్రాంతాలకు తరలుతున్నారు. నిందితులను పూర్తిస్థాయిలో అరెస్టు చేసే వరకూ ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించే అవకాశం లేదని ఇప్పటికే పోలీసులు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. దీనిపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నిందితులను పట్టుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మస్తరు నమోదుకు తప్పని తిప్పలు

ఉపాధి హామీ చట్టం పనులకు సంబంధించి రెండు పూటలు అన్‌లైన్ మస్తర్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లు నమోదు చేయాల్సి ఉంది. వేసవి నేపథ్యంలో ఉదయం 7 గంటలకు తరువాత 1 గంటకు అన్‌లైన్ మస్తర్లను వేస్తున్నారు. వారం రోజులుగా కోనసీమ జిల్లాలోని 14 మండలాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా మస్తర్లకు ఇబ్బందులు తలెత్తాయి. అయితే అధికారుల సూచనలతో ఉపాధి పనులను నిలిపేయకుండా మాన్యువల్‌గా మస్తర్లను ఫీల్డ్ అసిస్టెంట్లు నమోదు చేస్తున్నారు. పనుల అనంతరం కోనసీమ జిల్లా సరిహద్దులైన యానాం, జొన్నాడ, తాళ్లరేవు, గోదావరి లంకల్లోకి వెళ్లి మస్తర్లను నమోదు చేస్తున్నారు.



కోనసీమ సరిహద్దు లంకల్లో నెట్ కోసం వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

సాఫ్ట్‌వేర్ రంగంపై తీవ్ర ప్రభావం

కోవిడ్ ప్రభావంతో అధిక శాతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. కోనసీమ జిల్లాలో రెండు వేల మందికి పైగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. చెన్నయ్, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థల్లో వీరు ఉద్యోగులుగా ఉన్నారు. ఏడాదిన్నర నుంచి వీరు ఇంటి నుంచే పనులు చేస్తున్నారు. వారం రోజుల నుంచి ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో చాలా మంది ఇతర జిల్లాలకు వలస వెళ్లిపోయారు. కొంతమంది మాత్రం జిల్లా సరిహద్దులోని ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న ప్రాంతాలకు వెళ్లి పని చేసుకుంటున్నారు.

ట్రెజరీలో పూర్తికాని బిల్లులు జీతాలు, పింఛన్ల పంపిణీపై ప్రభావం

ఇంటర్నెట్ లేని కారణంగా అమలాపురంలోని ట్రెజరీ కార్యాలయంలో సేవలు నిలిచిపోయాయి. ఇంటర్నెట్ లేని కారణంగా జీతాలు, ఇతర బిల్లులు నిలిచిపోయాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా వద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్ల పంపిణీ అయోమయంలో పడింది. లబ్ధిదారులకు పింఛను అందించా లంటే తప్పని సరిగా వేలిముద్ర లేదా ఐరిష్‌ను తీసుకోవాల్సి ఉంది. ఇవి పనిచేయాలంటే ఇంటర్నెట్ తప్పని సరి. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జీతాలు బిల్లులు కూడా నిలిచిపోయినట్టు అధికారులు చెబుతున్నారు.

ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలి

నేను ఆరు నెలలుగా సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాను. ప్రస్తుతానికి వర్క్ ఫ్రమ్ హోమ్‌లో భాగంగా ఇంటి నుంచే వర్క్ చేస్తున్నాను. వారం రోజుల నుంచి నెట్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాను. ఎక్కడ నెట్ సేవలు అందుతున్నాయో చూసుకుని అక్కడకు వెళ్లి పనిచేయాల్సి వస్తోంది. వెంటనే ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలి.

- కె.రామకృష్ణ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, అమలాపురం

సరిహద్దులకు వెళ్లాల్సి వస్తోంది

ఆన్‌లైన్ మస్తర్లను నమోదు చేయాలంటే ఇంటర్నెట్ తప్పని సరి. నెట్ సేవలు లేకపోవడంతో సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి మస్తర్లను నమోదు చేస్తున్నారు. మహిళా సిబ్బంది ఈ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నెట్ సేవలను కొనసాగించాలి.

- పాలమూరి మోహన్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

54 కేజీల వెండి స్వాధీనం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

అంతర్రాష్ట్ర దొంగలను భీమవరం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి 54 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. రాజస్థాన్‌కు చెందిన మితలాల్ తెజరామ్ మాలి (ముఖేష్) పాత నేరస్తుడు. గతంలో వెండి వ్యాపారం చేసి నష్టపోయాడు. దీంతో తన స్నేహితులు ఉత్తమ్ సింగ్, విక్రమ్‌సింగ్, నాగేంద్ర సహని, సునీల్, సందీప్‌లతో కలిసి దొంగతనాలకు పాల్పడేవాడు.ఈ తరహాలోనే ఏప్రిల్ ఏడున పశ్చిమగోదావరి జిల్లా ఉండిలోని శశి జ్యూయలరీస్‌లో దొంగతనం చేశాడు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ వద్ద పోలీసులను చూసి పారిపోతున్న ముఖేష్, నాగేంద్ర సహానిలను అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్టు చేశారు. వారి నుంచి 54 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.37.80 లక్షలు ఉంటుందని ఎస్‌పి తెలిపారు. మిగిలిన వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

సెన్సెక్స్ 359 పాయింట్ల పతనం

ముంబయి : వరుసగా మూడు సెషన్లలో లాభాలు నమోదు చేసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు జిడిపి గణంకాల భయాలతో పాటు చమురు ధరల సెగ తగిలింది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2021-22లో భారత జిడిపి పడిపోవచ్చన్న అంచనాలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ పరిణామాల మధ్య సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 359 పాయింట్లు లేదా 0.64 శాతం కోల్పోయి 55,566కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 77 పాయింట్ల నష్టంతో 16,584 వద్ద ముగిసింది. నిఫ్టీ-50లో ఒఎన్‌జిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్, ఎస్‌బిఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: నెం.2, దేర్ హౌస్, 1వ అంతస్తు, ఎన్ ఎస్ సీ బోస్ రోడ్, చెన్నై-600001.
బ్రాంచ్ ఆఫీస్: 36-7-14, 2వ అంతస్తు, కొదూరి స్క్వేర్, కందూరి వీధి, ఇన్‌స్పేట, రాజమండ్రి-533101.
సంప్రదించాల్సిన నెం. అంచల సురేష్ 9848525328/శ్రీరఘుపత్రుని సుధాకరరావు, మొబైల్‌నెం. 7658941947/కనక కిషోర్ 7386369698.

స్థిరాస్తుల కోసం ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)లోని నిబంధనతో పాటు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడింది,చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిభౌతిక స్వాధీనం తీసుకున్నదాన్నిఇకపై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది.తాకట్టు ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము https://chola-lap.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఖాతా సంఖ్య మరియు ఋణ గ్రహీత, సహ ఋణ గ్రహీత, తాకట్టు పెట్టిన వారి పేరు	సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసు యు/ఎస్ తేదీ & ప్రకారం మొత్తం	స్థిరాస్తి వర్ణన	రిజర్వు ధర జమ చేయాల్సిన బయాన సొమ్ము వేలం పెంపు మొత్తం (రూ. ల్లో)	ఇ వేలం తేది మరియు సమయం బయాన సొమ్ము జమ చేయుటకు చివరి తేది తనిఖీ తేది
X0HERMY00002892189 1) రాజు కొండెపుడి డో.నెం. 102-6-51, రాఘవేంద్రనగర్, బొమ్మూరు, రాజమండ్రి రూరల్-533124. 2. రమణ కొండెపుడి, డో.నెం. 102-6-51 రాఘవేంద్రనగర్, బొమ్మూరు, రాజమండ్రి రూరల్-533124. 3. ఢిల్లీ ఆంధ్ర రోడ్‌వేస్, డో.నెం. 102-6-51 రాఘవేంద్రనగర్, బొమ్మూరు, రాజమండ్రి రూరల్-533124.	10.06.2021 మరియు రూ. 40,09,274.89/- 07.06.2021 నాటికి.	మొత్తం భాగం మరియు పార్శిల్ యొక్క అస్తి తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్-రిజిస్ట్రీ, రాజమండ్రి రూరల్ మండలం, బొమ్మూరు గ్రామ పంచాయతీ ఏరియా, బొమ్మూరు గ్రామం, వార్డు నెం. 5, ఆర్.ఎస్.నెం. 74 వద్ద హౌస్ బేరింగ్ డో.నెం. 5-168, సైట్ కలిగి ఉన్న 176 స్క్వేర్ యార్డ్స్ లేదా 147.15 స్క్వేర్ మీ. సైట్ మరియు బేరింగ్ డో.నెం. 102-6-51 జి+ఆర్‌సిసి బిల్డింగ్ అన్ని సాధారణ మరియు సులభమైన హక్కులు కట్టుదిట్టమైన: తూర్పు: పంచాయతీ రోడ్డు-36పీ., పడమర: మేడిచర్ల రాధకు చెందిన ధాబా హౌస్- 36.0పీ., దక్షిణం: శ్యామ్‌సరళ టవర్స్ 44ఫీ., ఉత్తరం: సుంకర వెంకట రమణకు చెందిన ధాబా హౌస్-44.0ఫీ.	Rs.71,00,000/- Rs.7,10,000/- Rs.25,000/-	08-07-2022 at 11:00 am to 1:00 PM (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) 04-07-2022 (Up to 5.30P.M.) 29-06-2022 and 30-06-2022 (10.00 A.M to 1:00. P.M.)

1.ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ https://chola-lap.auctiontiger.net & https://www.cholamandalam.com/auction-notices వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు.ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు అన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్కి సంప్రదించవచ్చుబీఎస్ రామ్ శర్మను సంప్రదించండి - సంప్రదించాల్సిన నంబర్: 8000023297/ 079-35022182. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://chola-lap.auctiontiger.net &https://www.cholamandalam.com/auction-noticesనిరీక్షించేసి సందర్శించండి
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ: 01-06-2022, స్థలం: తూర్పుగోదావరి జిల్లా.
సం/- అధీకృత అధికారి, చోళమండలం పెట్టుబడి మరియు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.